క్లుప్తంగా

నేడు వైద్య శిబిరం

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని లయన్స్‌క్లబ్‌లో శుక్రవారం ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు లయన్స్‌క్లబ్ సీఎస్‌సీ ఆధ్వర్యంలో లేబర్‌కార్డ్ హోల్డర్లకు ఉచిత హెల్త్ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఉబేద్‌బిన్ యాహియా ఒక ప్రకటనలో తెలిపారు. 32 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిర్పూర్(టి): మండలంలోని ఆయా గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఇర్ఫాన్ తెలి పారు. కౌటాల ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.12కు చెందిన ఆశలత గైన్ తన సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. కాగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను గుర్తించి బాధితురాలికి గురువారం ఈజ్‌గాం ఎస్సై రామన్‌కుమార్ అప్పగించారు. కానిస్టేబుల్ నయీం, సిబ్బంది ఉన్నారు.

డీఎస్సీలో మెరిసిన లావణ్య


గజ్జెల లావణ్య

రెబ్బెన: వ్యవసాయ కుటుంబానికి చెందిన గజ్జెల లావణ్య ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా రెండో ర్యాంకు సాధించింది. మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన గజ్జెల సుధాకర్, భాగ్యలక్ష్మిది వ్యవసాయం కుటుంబం. అయినప్పటికీ ఎంతో కష్టపడి పిల్లలను ఉన్నత స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. అందుకు తగినట్లుగానే పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించారు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో కూతురు లావణ్య డీఎస్సీకి ప్రిపేర్ అయింది. ఇంట్లోనే ఉండి కష్టపడి చదివింది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో 85.7 మార్కులు సాధించి ఎస్టీటీ జిల్లా రెండో ర్యాంకు సాధించింది. తల్లిదండ్రుల కలను నెరవేర్చటంతో పాటు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన లావణ్యను గ్రామస్థులు అభినందించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి


రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని అంజీ, వాల్గొండ, హీరపూర్, భీంజితండా, పిట్ట బొంగరం గ్రామాల్లో సందర్శించి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణా లను ప్రారంభించారు. ప్రజల దూరభారం తగ్గేంచేందుకు గ్రామాల్లో రేషన్ దుకాణాలను ప్రారంభించడం జరిగిందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తుందన్నారు. రోడ్లు, తాగునీరు, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముఖడే ఉత్తం, ఎండీ మసుద్, జితేందర్, సోమోరే నాగోరావ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రా మాల ఆదివాసీ నాయకులు గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంద్రవెల్లి మాజీ సర్పంచ్ కొరెంగా సుంకట్‌రావ్, మాజీ వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, మాజీ ఎంపీటీసీ జుగ్నాక్ కాశీరాం, తుడుందెబ్బ మాజీ మండల అధ్యక్షుడు జుగ్నాక్ భరత్‌తో పాటు 60 మంది ఆదివాసీ పెద్దలు, యువకులు పార్టీలో చేరారు.

మీ సేవ కేంద్రాలతో ఎంతో మేలు

ఉట్నూర్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దంతన్‌పల్లి గ్రా మంలో మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఖయ్యూం, చంద్రయ్య, దాసండ్ల ప్రభాకార్, ముబీన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

తాంసి: భీంపూర్ మండలంలోని ఇందూర్‌పల్లి గ్రామంలో ఐటీడీఏ నిధులతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముంతాజ్ బేగం ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో సామూహిక బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మాజీ సర్పంచ్ దాదారావు, అంగన్‌వాడీ టీచర్లు పద్మ,నజీమా, కవిత, సునీత పాల్గొన్నారు.

శరన్నవరాత్రులు ప్రారంభం

దహెగాం: మండల కేంద్రంతో రాళ్లగూడ, బీబ్రా, తదితర గ్రామాల్లో శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం దుర్గామాతను ప్రతిష్ఠించారు. శోభాయాత్రతో దుర్గామాత విగ్రహాలను తీసుకువచ్చి మండపంలో ప్రతిష్ఠించారు. అనంతరం ప్రజలు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బెజ్జూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కేంద్రంలోని శ్రీరంగ నాయక స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద దేవీ ప్రతిమను మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. అలాగే మండలంలోని ఏటిగుడలో సైతం నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

కాగజ్‌నగర్ రూరల్: శరన్నవరాత్రులను పురస్కరించుకుని గురువారం కాగజ్‌నగర్ పట్టణం, మండలంలోని ఆయా వాడల్లో భక్తులు దుర్గా


విగ్రహాన్ని తీసుకువెళ్తున్న నిర్వాహకులు

మాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, రేణుకామాతా దేవాలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెయిన్ మార్కెట్, సర్‌సిల్క్ ఏరియా, కాపువాడతో పాటు తదితర కాలనీల్లో దుర్గామాత విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు.

చింతలమానెపల్లి: సిర్పూర్ నియోజకవర్గంలో దసరా ఉత్సవాలలో భాగంగా బెంగాలీలు తమ సాంప్రదాయం ప్రకారం ఈనెల 9 నుంచి దుర్గా


ప్రత్యేక పూజలు పూజలు చేస్తున్న భక్తులు

దేవి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాలకోసం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం, చింతలమానెపల్లి మండలంలోని రవింద్రనగర్, సిర్పూర్(టి) మండలంలోని లక్ష్మీపూర్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా శుక్రవారం నుంచి నవరాత్రుల ప్రారంభం కావడంతో భక్తులు దు ర్గామాత విగ్రహాలను మండపాల్లో గురువారం ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.


దుర్గాదేవీ విగ్రహాన్ని తీసుకువస్తున్న భక్తులు


బాలాత్రిపుర సుందరి అలంకరణలో..


కన్యకాపరమేశ్వరి ఆలయంలో..


పూజలు చేస్తున్న భక్తులు

'కుమురం సూరు వర్ధంతి అధికారికంగా నిర్వహించాలి'

ఉట్నూర్‌రూరల్: జోడేఘాట్ వీరుడు కుమురంభీం అనుచరుడు కుమురం సూరు వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కుమురం సూరు యువసేన జిల్లా గౌరవ అధ్యక్షుడు టేకం వినాయక్, జిల్లా అధ్యక్షుడు కొమురం రాజు కోరారు. ఈసందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ.. ఐటీడీఏ ద్వారా నిధులు సమకూర్చడంతో పాటు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొలాం సేవా సంఘం భవనంలో నిర్వహించే సమావేశానికి ప్రజలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో విజయ్‌కుమార్, ఆత్రం మానిక్‌రావు, టేకం తుకారాం పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు భోజనం ఏర్పాటు


భోజనం వడ్డిస్తున్న డీఈవో ప్రణీత

ఆదిలాబాద్‌టౌన్: డీఎస్సీ అభ్యర్థులకు పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం జిల్లా నలుమూలల నుంచి హాజరైన అభ్యర్థులు, వారి కుటుంబీకులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని జిల్లా విద్య శాఖాధికారి ప్రణీత ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణకుమార్, నర్సింహా స్వామి పాల్గొన్నారు.

క్రీడల్లో మరింత రాణించాలి

రెబ్బెన: ఏరియాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడల్లో మరింత రాణించి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. ఇటీవల హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో గోలేటిటౌన్‌షిప్‌కు చెందిన దామెర ప్రేమ్‌దీప్ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. దీంతో గురువారం గోలేటిలోని జీఎం కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. సీనియర్ విభాగం లోనూ ప్రేమ్‌దీప్ రాణించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం రాజమల్లు, డీజీఎం ఉజ్వల్‌కుమార్ బెహారా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.


ప్రేమ్‌దీప్‌ను అభినందిస్తున్న జీఎం శ్రీనివాస్

అవార్డు అందుకున్న అధికారికి సన్మానం..

జాతీయ స్థాయిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ అందచేసే కోల్‌ఇండియా ఉత్పాదకత అవార్డును అందుకున్న ఏరియా ఐఈడీ డీజీఎం ఉజ్వల్‌కుమార్ బెహారాను గురువారం గోలేటిలోని జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాస్ అభినందించి శాలువాతో సత్కరించారు.

ఏరియాలో 49 శాతం ఉత్పత్తి

రెబ్బెన: గడిచిన సెప్టెంబర్‌లో బెల్లంపల్లి ఏరియా 49 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జీఎం శ్రీనివాస్ తెలిపారు. గురువారం గోలేటి టౌన్‌షిప్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. సెప్టెంబర్‌లో 2.4లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించగా.. 1.18 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 49 శాతం సాధించినట్లు పేర్కొన్నారు. గత నెలలో 16 రోజుల పాటు ఏరియాలో కురిసిన వర్షాల కారణంగా 51 శాతం బొగ్గు ఉత్పత్తిని నష్టపోయినట్లు తెలిపారు. ఆగస్టు నెలతో పోల్చితే సెప్టెంబర్‌లో అదనంగా బొగ్గు ఉత్పత్తిని సాధించామన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఉత్పత్తి ప్రక్రియను


మాట్లాడుతున్న ఏరియా జీఎం శ్రీనివాస్

వేగవంతం చేశామన్నారు. అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకుల సహకారంతో లక్ష్యసాధనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీజీఎం ఐడీవో ఉజ్వల్‌కుమార్ బెహారా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

రెబ్బెన: క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని బెల్లంపల్లి ఏరియా ఎస్వోటూజీఎం రాజమల్లు అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం డబ్ల్యూపీఎస్ వార్షిక క్రీడల్లో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ఉద్యోగులు ప్రతీరోజు కొంత సమయాన్ని వ్యాయామం, క్రీడల కోసం కేటాయించాలన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. ఉద్యోగ క్రీడాకారులు జట్టుగా కోల్‌ఇండియా పోటీల్లో రాణించాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఇందులో బెల్లంపల్లి జట్టుపై


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రాజమల్లు

మందమర్రి జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో డీజీఎం ఉజ్వల్‌కుమార్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, కోఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వర్షం కురవాలని పూజలు



దహెగాం: గత కొన్ని రోజుల నుంచి వరుణుడు జాడ లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పూత కాత దశలో ఉన్నందున వర్షం కురిస్తే పంట దిగుబడి వస్తుందని ఎదురు చేస్తున్నారు. అయితే గురువారం మండల కేంద్రంతో పాటు లగ్గాం గ్రామంలో గ్రామస్తులు వర్షం కురవాలని పూజలు చేశారు.



మహిళలు, రైతులు పోచమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లి, సమ్మక్క సారలమ్మ, మల్లన్న, బొడ్రాయి దేవుళ్లకు జలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం కప్పతల్లి ఆట ఆడారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం


వివరాలు సేకరిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

సిర్పూర్(టి): మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామంలో గురువారం ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో తె లంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి డిజిటల్ కార్డుల సర్వే చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య, ఆర్ఐ గోపాల్, జూనియర్ అసిస్టెంట్ సోహెల్, కమలాకర్, పంచాయతీ కార్యదర్శులు సందీప్, రాహుల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను గురువారం అధికారులు ప్రారంభించారు. పట్టణంలోని 14వ వార్డు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక కాగా.. గురువారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు టీంల ద్వారా సర్వే చేస్తున్నామని, ఈనెల 8వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ప్రతిఒక్కరూ అందుబాటులో ఉండి సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


సర్వే చేస్తున్న అధికారులు

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి


మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమణ

నేరడిగొండ: మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో గ్రామ పంచాయతీ బాధ్యతగా వ్యవహరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎన్వీ రమణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతీనెల మూడు సార్లు మంచినీటి సరఫరా ట్యాంకులను శుభ్రపర్చాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైన పైపు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో లక్ష్మణ్, ఏఈ సతీష్ పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్అర్బన్: పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖలు, ఇంజనీరింగ్ అధికారులతో పీఎం జన్‌మన్ పనుల నిర్వాహణపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పీవీటీజీ గ్రామాల్లో మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనాల నిర్మాణంలో టెండర్ దశలో ఉన్న వాటి వివరాలతో నివేదికలు అందించాలన్నారు. పీవీజీటీ కోసం 3,600 ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 724 మంది రైతుల ఆధార్ లింకేజీ పూర్తి చేయాలని, కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుల


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ధ్రువీకరణ పత్రాలు, ఆహారభద్రత కార్డుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతీ ఇంటికి శుద్ధజలం అందించాలన్నారు. అంగన్‌వాడీల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని, వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలకు రివాల్వింగ్ ఫండ్ అందించాలని, జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీటీడీవో రమాదేవి, డీఎంహెచ్‌వో తుకారం భట్, డీఆర్‌డీఏ దత్తారాం, అదనపు డీఆర్‌డీఏ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


వన్యప్రాణులను సంరక్షించాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ వన్యప్రాణులను సంరక్షించాలని సిరిచెల్మ రేంజ్ అధికారి అరుణ అన్నారు. వన్యప్రాణి సప్తా కార్యక్రమంలో భాగంగా గురువారం కుంటాల జలపాతం వద్ద పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, చెత్తను శుభ్రం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన్యప్రాణులకు హాని కలిగించవద్దని సూచించారు. వన్యప్రాణుల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో కుంటాల సెక్షన్ ఎఫ్ఎస్‌వో వసంత్ కుమా ర్, ఎఫ్‌బీవోలు సచిన్, సందీప్, పోచం,


చెత్తను తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది

ఈడీసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కమ్మేసిన మంచుదుప్పటి



దహెగాం: వాతావరణంలో మార్పుల కారణంగా మండలంలోని ఇట్యాల గ్రామ సమీపంలో గురువారం మంచు దుప్పటి కమ్మేసింది. పంటలపై, వాగు వద్ద పొగమంచు అందాలు ఆకట్టుకున్నాయి. ఉదయం పొగమంచు కారణంగా వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



సేవా కార్యక్రమాలు అభినందనీయం


సన్మానిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఏజెన్సీ గ్రామాల్లో సాడిగే రాజగోపాల్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన సాడిగే రాజగోపాల్ అవార్డు అందుకున్న విషయాన్ని తెలుసుకున్న బండి సంజయ్ గురువారం కరీంనగర్‌లో ఆయనను సన్మానించారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంత స్థితిగతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.